www.eenadupratibha.net

# బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (తెలంగాణ)

## సంగ్రహణాత్మక మూల్యాంకనం – II

## పదోతరగతి తెలుగు నమూనా ప్రశ్నపత్రం

## పేపర్ – II

సమయం: 2 గం.45 ని. | పార్టు – A & B | గరిష్ఠ మార్కులు: 40

సూచన: i) మొదటి 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదువుకోవడానికి, మిగతా 2.30 గంటల సమయం జవాబులు రాయడానికి కేటాయించారు.

సమయం: 2 గంటలు | పార్టు – A | గరిష్ఠ మార్కులు: 30

**I. అవగాహన – ప్రతిస్పందన (చదవడం– అవగాహన చేసుకోవడం)** **20 మార్కులు**

**అ) కింది పేరాను చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **5 × 1 = 5**

కైకేయి స్వయంగా తెచ్చి ఇచ్చిన నార చీరలను సీతారామలక్ష్మణులు ధరించారు. తల్లిదండ్రులకు నమస్కరించారు. సుమిత్ర లక్ష్మణుడితో 'నాయనా శ్రీరాముడిని నీ తండ్రి అయిన దశరథుల వారిలా, సీతను నన్నుగా భావించు, అడవిని అయోధ్య అనుకో. సుఖంగా వెళ్లి రా' అని దీవించింది. సుమంత్రుడు రథాన్ని సిద్ధం చేశాడు. సీతారామలక్ష్మణులు రథాన్ని ఎక్కారు. రథం వేగంగా ముందుకు సాగుతుంది. శ్రీరాముడిని విడవలేక కొందరు పౌరులు ఆ రథానికి రెండువైపులా, వెనుక భాగంలో వేలాడారు. మంగళవాద్య ఘోషతో మార్మోగాల్సిన అయోధ్య దుఃఖసంద్రమైంది. దశరథుడు తీవ్రమైన బాధతో కౌసల్యా మందిరానికి వచ్చాడు. కౌసల్యాదేవి శోకమూర్తిలా ఉంది. సుమిత్రాదేవి ఆమెను ఓదార్చింది.

ప్రశ్నలు:

1) నారచీరలను రామలక్ష్మణులకు ఎవరు తెచ్చి ఇచ్చారు?

2) 'సీతను నన్నుగా భావించు' అని ఎవరు ఎవరితో అన్నారు?

3) సుమంత్రుడు దేన్ని సిద్ధం చేశాడు?

4) పౌరుల రథానికి ఎందుకు వేలాడారు?

5) కౌసల్యాదేవిని ఓదార్చింది ఎవరు?

**ఆ) కింది పేరాను చదివి 5 ప్రశ్నలు తయారు చేయండి.** **5 × 1 = 5**

విద్యార్థికి క్రమశిక్షణ చాలా అవసరం. ఒక క్రమపద్ధతి ప్రకారం తన పనులన్నీ తానే చేసుకోవాలి. ఇతరులపై ఆధారపడకూడదు. ఎప్పటి పనులు అప్పుడే చేయలి. వాయిదా వేయకూడదు. ఆత్మనిగ్రహాన్ని అలవరచుకోవాలి. చీటికి మాటికి కోపం తెచ్చుకోకూడదు. తోటివారిని చూసి ఈర్ష్య పడకూడదు, అసూయపడకూడదు. చదువులో, మంచి ప్రవర్తనలో తోటివారిని మించాలనే పట్టుదలతో కృషిచేయాలి. అంతేకానీ, వారు నీకంటే ముందున్నారని అసూయ పడకూడదు. నీకంటే వెనుకబడిన వారిపట్ల చులకన భావం ఉండకూడదు. వారికి తగిన ప్రోత్సాహం ఇవ్వాలి.

6) .......................

7) .......................

8) .......................

9) .......................

10) .......................


www.eenadupratibha.net

**ఇ) కింది పద్యానికి ప్రతిపదార్థం రాయండి.** **1 × 5 = 5**

**11.** నిరయంబైన, నిబంధమైన, ధరణీ నిర్మూలనంబైన, దు
ర్మరణం బైనc గులాంతమైన నిజమున్ రానిమ్ము; కానిమ్ము పో;
హరుఁడైనన్, హరియైన, నీరజభవుం డభ్యాగతుండైన నౌc;
దిరుగన్ నేరదు నాదు జిహ్వ; వినుమా! ధీవర్య! వేయేటికిన్

**ఈ) కింది పద్యాన్ని చదివి అర్థం చేసుకోండి. ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **5 × 1 = 5**

ధనము కూడబెట్టి దానంబు చేయక
తాను దినక లెస్స దాచుగాక
తేనెటీగ గూర్చి తెరువరి కియ్యదా
విశ్వదాభిరామ వినురవేమ

**12.** దానం చేయక తాను తినక దాచేది ఏమిటి?

**13.** తేనెటీగ దాచింది ఎవరి వశమవుతుంది?

**14.** 'తెరువరి' అంటే అర్థం ఏమిటి?

**15.** ఈ పద్యానికి ఉన్న మకుటం ఏమిటి?

**16.** పైపద్యం ఏ శతకం లోనిది?

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత** (10 మార్కులు)

**కిందివాటిలో ఏవైనా రెండు ప్రశ్నలకు జవాబులు రాయండి.** **2 × 5 = 10**

**17.** వీరతెలంగాణ పాఠం ఆధారంగా తెలంగాణ తల్లి గొప్పదనం తెలిపేలా 'తెలంగాణ తల్లి' ఏకపాత్రాభినయం రాయండి.

**18.** 'పరిసరాల పరిశుభ్రత కోసం కృషి'- అనే అంశం పై కరపత్రం తయారు చేయండి.

**19.** మీకు నచ్చిన పుస్తకం గురించి తెలుపుతూ మీ మిత్రుడికి లేఖ రాయండి.

www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు | పార్టు – B | గరిష్ఠ మార్కులు: 10

**III.** భాషాంశాలు (వ్యాకరణం) 10 మార్కులు

**కిందివాటికి సరైన జవాబులు గుర్తించి రాయండి.** **10 × 1 = 10**

**20.** 'రసైక' విడదీయండి. ( )

అ) రస + ఏక ఆ) రస + ఐక ఇ) రస + ఎక ఈ) రసై + అక

**21.** గసడదవాదేశ సంధి పదాన్ని గుర్తించండి. ( )

అ) కాలుసేతులు ఆ) ఆసువోయుట ఇ) పైరెండూ ఈ) జగమెల్ల

**22.** బహుప్రీహి సమాసానికి ఉదాహరణ- ( )

అ) పుష్పగుచ్ఛం ఆ) సుందరాకారములు ఇ) చక్రపాణి ఈ) యయాతిచరిత్ర

**23.** 'కాకతీయుల కంచుగంట' ఈ పదం ఏ సమాసానికి చెందింది? ( )

అ) షష్ఠీ తత్పురుష ఆ) తృతీయ తత్పురుష ఇ) పంచమీ తత్పురుష ఈ) ప్రథమ తత్పురుష

**24.** 'నజభజజజర' అనే గణాలు ఏ పద్యపాదంలో వస్తాయి? ( )

అ) ఉత్పలమాల ఆ) శార్దూలం ఇ) మత్తేభం ఈ) చంపకమాల

**కిందివాటిని అడిగిన విధంగా రాయండి.**

**25.** పోతన భాగవతం రాశాడు (కర్మణి వాక్యంగా మార్చండి.)

**26.** రాము తాను రానని యాదుల్‌తో అన్నాడు. (ప్రత్యక్ష కథనంలోకి మార్చండి)

**27.** శ్లేషాలంకార లక్షణం రాయండి.

**28.** మబ్బుకు మనసే కరిగితే అది నీరవుతుంది.

మనసుకు మబ్బే ముసిరితే కన్నీరవుతుంది. (అలంకారాన్ని గుర్తించండి)

**29.** పొత్తంబై కడునేర్పుతో హితము నుద్బోధించు మిత్రుండు సం

(ఈ పద్య పాదానికి గురువు, లఘువులు గుర్తించి, గణవిభజన చేసి ఏ పద్య పాదమో తెలపండి)

## పార్టు – B

### సమాధానాలు

20–అ; 21–ఇ; 22–ఇ; 23–అ; 24–ఈ

25. భాగవతం పోతనచే రాయబడింది

26. రాము 'నేను రాను' అని యాదుల్‌తో అన్నాడు

27. నానార్థాలను కలిగి ఉన్న పదాలతో వాక్యం ఉంటే దాన్ని శ్లేషాలంకారం అంటారు

28. అంత్యానుప్రాస అలంకారం

29.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| U U U | I I U | I U I | I I U | U U I | U U I | U |
| పొ త్తం బై | క డు నే | ర్పు తో హి | త ము ను | ద్బో ధిం చు | మి త్రుం డు | సం |
| మ | స | జ | స | త | త | గ |

పైపద్య పాదం శార్దూలం

**రచయిత: జి. అంజాగౌడ్**

www.eenadupratibha.net